కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 21 నవంబర్ 2025

## కడపలో ఘనంగా ఏక్తా దివాస్..

కడప కార్పొరేషన్, నవంబర్ 20 ప్రభాతవార్త:



భారతదేశం ఐక్యంగా ఉండేలా దాదాపు 562 సంస్థానాలను దేశపులి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విలీనం చేశారనీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బిజెపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ బాలకృష్ణ అన్నారు. భారతదేశ తొలి ఉప ప్రధానీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి గురువారం కడప సభా భవన్ లో ఏక్తా దిస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వరకు ఏక్తా దివస్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యూహాత్మకత, దార్శనికత, రాజనీతిజ్ఞత, దౌత్యం పరంగా.. అవసరమైనప్పుడు సైనిక చర్యలు వంటివి ఉపయోగించి సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన కృషి వల్లనే భారతదేశం బాల్కనైజేషన్ కాకుండా ఐక్యంగా మారిందనీ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బిజెపి నాయ కులు లక్ష్మీనారాయణ రెడ్డి, చలపతి, పవన్ కుమార్, లక్ష్మణరావు, కృష్ణారెడ్డి, హరి ప్రసాద్, రామ్మోహన్ రెడ్డి, చాగలమర్రి ఓబులేసు, డాక్టర్ శివ నాయక్, నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం

చిన్నమండెం నవంబర్ 20 ప్రబాత వార్త:



మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికు పలు వురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

### రిలయన్స్ పరిశ్రమకు కేటాయించిన ప్రభుత్వ భూములు

వార్త పరిశోధన

# భారీగా ఆక్రమణ



రిలయన్స్ సంస్థకు కేటాయించిన భూములకు కంచె వేసి ఆక్రమించిన దృశ్యం



ప్రభుత్వ భూములు ఆక్రమించినా విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు

### రెవెన్యూ, విద్యుత్ అధికారులకు భారీగా ముడుపులు... కంచెలు వేశారు...! విద్యుత్ లైన్లు ఇచ్చారు ...!!

రాజంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త

వ్యవస్థలు అవినీతికి పరాష్టకాష్టగా మారాయి. ముడుపులు బుట్ట చెబితే ఏమైనా చేస్తామంటున్నారు. కొండలు లేదు, గుడ్డలు లేదు, వాగులు లేదు వంకలు లేదు, ఏవైనా చేసుకోండి, మా వాటా మాకు ఇవ్వండి, మీకేమైనా చేస్తాం ,ఇదే తంతు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ తాజాగా రిలయన్స్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా కేటాయించిన 100 ఎకరాల ప్రభుత్వ భూములు చాలావరకు ఇప్పటికే ఆక్రమణకు గురి అయ్యాయి. కంప్రెస్డ్ బయోగ్యాస్ పరిశ్రమ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థకు కేటాయించిన నేపథ్యంలో ఖి వార్త ఖి ఆయా భూములు పరిశీలించేందుకు వెళ్లింది. దీంతో ఆక్రమణ వ్యవహారం బయటపడింది.ఆశ్చర్యం ఏమిటంటే ఈ భూములు ఆక్రమణకు గురైనా వాటికి విద్యుత్ కలెక్షన్లు ఇవ్వడం కొస మెరుపు. రాష్ట్ర ప్రభుత్వం రాజంపేట మండలం గుండ్లూరు, పులపత్తూరు గ్రామ పొలంలో రిలయన్స్ సంస్థకు కంప్రెస్డ్ బయోగ్యాస్ పరిశ్రమ ఏర్పాటుకు 150 ఎకరాలు కేటాయించింది.అందులో గుండ్లూరు గ్రామ పొలంలో 100 ఎకరాలు కేటాయించింది. సర్వే నెంబర్ 805 లో ఈ భూములు కేటాయించింది. అయితే ఇప్పటికే ఈ భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురయ్యాయి. రెవిన్యూ అధికారుల అండదండలతో ఆక్రమణదారులు ఇష్టా రాజ్యాంగ పెద్ద ఎత్తున కంచెలు వేసి స్వాధీనం చేసుకున్నారు. క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి అధికారులకు తెలియకుండా ఈ ఆక్రమణలకు జరిగేందుకు ఏ మాత్రం అవకాశం లేదు. అయితే రిలయన్స్ సంస్థకు భూములు కేటాయించే ముందు కనీసం రెవెన్యూ అధికారులు ఈ భూములను పరిశీలించారో తెలియదు కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేవు. గుండ్లూరు పులపత్తూరు తారు రోడ్డు పక్కనుంచి ఈ ఆక్రమణలు ప్రారంభమయ్యాయి. కనుచూపు మేరలో ఉన్న కొండల వరకు ఆక్రమణదారులు కంచె వేసి తమ భూములు అన్నట్లు ఆక్రమించుకున్నారు.అసలు విశేషమేమిటంటే ప్రభుత్వ భూములు ఆక్రమించిన వాటికి విద్యుత్ సర్వీసు కనెక్షన్లు ఇవ్వడం విశేషం. వైసిపి హయంలో ఇదే భూములను పలు ప్రభుత్వ సంస్థలకు కేటాయించాలని ప్రతిపాదనలు ఉన్నాయి. ఎంఐజి లేఔట్ కూడా ఇదే చోట ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి స్థానిక రెవెన్యూ అధికారులు ప్రతిపాదనలు పంపి ఉన్నారు. అయితే కారు రూపం దాల్చకపోవడంతో ఈ భూములు పై స్థానిక అక్రమార్కుల కన్ను పడింది. అంతే రోజుకొకరు ఆక్రమనలకు శ్రీకారం చుట్టారు. ఇంతవరకు పెద్ద ఎత్తున జరిగిన ఈ ఆక్రములపై స్థానిక అధికారులకు సమాచారం లేనట్లే తెలుస్తోంది. ఎందుకంటే ఇక్కడ ఆక్రమణలకు గురైన పొలాల్లో ఇది ప్రభుత్వ భూమి అని కనీసం బోర్డు పెట్టిన దాఖలాలు కూడా లేవు. దీన్ని బట్టి చూస్తే కొందరు రెవెన్యూ అధికారులకు ముడుపులు ముట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే వారు ప్రేక్షక పాత్ర పోషించారని సమాచారం. మరి ప్రస్తుతం రిలయన్స్ సంస్థకు ఈ భూములను కేటాయించిన నేపథ్యంలో ఆక్రమణదారులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. ఎందుకంటే రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పొరపాటున క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించేందుకు అక్కడికి వెళితే రెవిన్యూ అధికారుల పరువు పోవడం ఖాయం.

## ఆర్టీపీపిని సందర్శించిన అసెంబ్లీ కమిటీ





యర్రగుంట్ల నవంబర్ 20 ప్రభాతవార్త;

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టును రాష్ట్ర అసెంబ్లీ కమిటీ చైర్మన్ ఆముదాలవలస ఎమ్మెల్యే రవికుమార్ నేతృతత్వంలో కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీపిపిలోని స్టేట్ గెస్ట్ హౌస్ నుంచి నేరుగా 600 మెగా ప్లాంట్ ను సందర్శించారు అక్కడ ఈఎస్పీ పవర్ జనరేషన్ చీమిని తదితర వాటినే పరిశీలించారు. అనంతరం ఈఎస్పీలో పవర్ జనరేషన్ సంబంధించి విషయాలను అక్కడ ఉన్న ఏపీ జెన్కో డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ఆర్టిపిపి సీఈ వాసుదేవరావు వివరించారు. అనంతరం అక్కడి నుంచి కోల్ ప్లాంట్ ను సందర్శించారు. కోల్ పవర్ జనరేషన్ కోసం ఏ విధంగా సరఫరా అవుతుంది వ్యాగిన్లు విధి విధానాలను వాటిని పరిశీలించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు అనంతరం ఆర్టిపిపి పరిపాలన విభాగము కార్యాలయంలో ఉన్న మీటింగ్ హాల్ నందు పవర్ జనరేషన్ కు సంబంధించి వివరాలను తెలియజేశారు. అక్కడ నుంచి గెస్ట్ హౌస్ వెళ్లి అక్కడ కమిటీ సభ్యులైన వారు మొక్కను మొక్కలు నాటారు ఈ కమిటీలో ఆముదాలవలస ఎమ్మెల్యే రవికుమార్ పామూరు ఎమ్మెల్యే వి కుమార్ రాజా కడప ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు పి గన్నవరం ఎమ్మెల్యే జి సత్యనారాయణ పాల్గొన్నారు. ఏపీ జేన్కో డైరెక్టర్ అశోక్ కుమార్ రెడ్డి ఆర్టిపిపి సీఈ వాసుదేవరావు ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కృష్ణయ్య విజిలెన్స్ సిఐ నారాయణ యాదవ్ కలమల్ల ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి ఎస్ పి ఎఫ్ ఆర్ఐ రమేష్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలవల గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు వారి సమస్యల పైన అసెంబ్లీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. కలమల లో ఉన్న తెలుగు శాసనాలను కాపాడాలని వాటిని భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలమల్ల గ్రామస్తులు కమిటీ సభ్యులకు విన్నవించారు.

## ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికిన అతికారి కృష్ణ



సిద్ధవటం,నవంబర్ 20ప్రభాతవార్త

పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి భాగంగా దేశప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో భాగంగా బుధవారం పుట్టపర్తిలో నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన ప్రధానమంత్రి మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్లో ఘన స్వాగతం పలికినట్లు రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ తెలిపారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం ఆకుల వీధి లో తననివాసంలో మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ రాయలసీమ అంతర్భాగమైన పుట్టపర్తి సత్యసాయి వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన ఆయనకు ఘనంగా స్వాగతం పలికామని దేశ ప్రధాని మన ఏపీ రాష్ట్రానికి అభివృద్ధి కొరకై ఆయన నిధులు ఇవ్వడం మన ఏపీ ప్రజల అదృష్టమని రాష్ట్రాన్ని విభజించు పాలించు అనే రీతిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విడగొట్టి ఏపీని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అధికారంలోకి రాదని ఏపీ అభివృద్ధి రాష్ట్రంలో ఉన్నకూటమి ప్రభుత్వానికి సాధ్య పడుతుందని గత వైసిపి ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ రాష్ట్రంలో తెలుగు ప్రజలకు చిచ్చుపెట్టి రాజకీయ రగడ చేసిందని అలాంటి పార్టీని రాష్ట్ర ప్రజలు బంగాళాఖాతంలో కలిపేశారని రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ తెలిపారు.

## పట్టణం సీసీ కెమెరాలతో పోలీసులు నిఘా

### 4 రోడ్లు 40 ప్రాంతాలు 80 కెమెరాలతో మైదుకూరు





మైదుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

రాయలసీమ డిఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్,మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించడం జరిగింది.పట్టణవాసుల భద్రత కోసం(కమాండ్ కంట్రోల్ రూమ్) 20లక్షల రూపాయలు తన సొంత డబ్బులు కేటాయించడం నా భాద్యతగా భావిస్తున్నానని,పట్టణంలోని పోలీస్ కార్యాలయాన్ని కూడ నూతనంగా నిర్మించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలు ధైర్యంగా ప్రశాంతంగా జీవనం సాగించాలన్నదే నా కోరిక అని అందుకోసం నావంతు సహాయ సహకారం అందించడం శాసనసభ్యుడిగా నా కర్తవ్యం అని తెలిపారు. డి ఐ జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక టెక్నాలజీ వాడడంలో పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతునదని, డిపార్ట్మెంట్ నినాదం "ఇన్విసిబుల్ పోలీస్ విసిబుల్ పోలీసింగ్" అంటే పోలీస్ కనిపించకున్న తన డ్యూటీ కనిపిస్తే చాలని ఆ విధంగా కమాండ్ కంట్రోల్ కార్యాలయం నుండి పట్టణం మొత్తాన్ని డేగ కళ్ళతో పహారా కాస్తుంటారన్నారు.ఈ సందర్భంగా ఈ సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన 25లక్షల నిధులను తన కష్టార్జితాన్ని కేటాయించి పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించినందుకు శాసన సభ్యులు సుధాకర్ యాదవ్ ను ప్రత్యేక అభినందనలు తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల పనితీరును ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పూర్తి చేసిన డిఎస్పీ రాజేంద్రనాథ్, పట్టణ సి.ఐ కె. రమణారెడ్డి,ఎస్సై చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు.ఎస్పీ నచ్చికేత్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి మోళిక వసతులకు కొన్ని పరిమితులు పరిధులు వుంటాయని అటువంటప్పుడు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ లాంటి వారు విధి నిర్వహణకు అవరమయ్యే వాటిని సమకూర్చడం గొప్ప విషయమని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం తమ పై అధికారి డి.ఐ.జి కోయ ప్రవీణ్ చేతులమీదుగా జరగడం అందులో నేను పాల్గొనడం సంతోషం అని పేర్కొ న్నారు. ఈ కమాండ్ కంట్రోల్ ఆలోచన మొదలు నేటి వరకు అనుక్షణం సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి చేసిన కృషిని ఉన్నతధికారుల ముందు గుర్తు చేసి ప్రత్యేకంగా శాసనసభ్యులు అభినందించడం జరిగింది.కార్యక్రమం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రమణారెడ్డి నేతృత్వంలో ఎటువంటి సమన్వయ లోపం లేకుండా చాక చక్యంగా సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, ఎస్సై సుబ్బారావు, ఇతర దిగువ సిబ్బంది సమన్వయతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు న్యాయం చేయాలని సిఐటియు ధర్నా



ఎమ్మార్వోకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు.

చిట్వేలి, నవంబర్ 20, ప్రభాతవార్త:

గ్రామ సేవకులుగా సేవలందిస్తున్న వీఆర్ఏలకు తక్షణమే న్యాయం చేయాలని సిఐటియు గురువారం రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎమ్మార్వో స్పందనకు వినతి పత్రం అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సిఐటియు అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ వేతనాలు పెంచుతామన్న గత ప్రభుత్వం ఏ ఒక్క రూపాయి పెంచకపోగా, కూటమి ప్రభుత్వం ఏర్పాటు 18 నెలలు కావస్తున్న వీఆర్ఏలకు న్యాయం జరగకపోగా పోరాడి సాధించుకున్న 300 డి ఏ ను రికవరీ చేసుకుని దారుణానికి పాల్పడిందన్నారు. డ్యూటీలు, రిసర్వేలు, నైట్ డ్యూటీలు పేరుతో వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు.నామినిలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలనే డిమాండ్ చేశారు. వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొరముట్ల సుధాకర్ మాట్లాడుతూ, వీఆర్ఏలకు గౌరవ వేతనంతో పార్ట్ టైం పనిచేస్తుంటే, పూర్తి కాలం, పనిచేయాలని పని భారం పెంచుతున్నారని, వెంటనే అటువంటి అదన పనులు చేయించడం మానుకోవాలని కోరారు. అదనపు పనికి, అదనపు వేతనం ఇవ్వాలని కోరారు. ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి,మండల నాయకులు,మల్లారపు గురయ్య, వీఆర్ఏ సంఘం మండల నాయకులు, బి.సుబ్బరాయుడు, సంగటి, శంకరు, జె.రమణ, జి నరేష్, మదన్ మోహన్, రామయ్య, పి సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

పులివెందుల, నవంబర్ 20 ప్రభాత వార్త :

కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి కలిగి షేక్ పర్వీన్ (37) ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన పులివెందులలో చోటుచే సుకుంది.పోలీసుల కథనం మేరకు పులివెందులకు చెందిన పర్వీన్ కు టిప్పు సుల్తాన్‌తో నాలుగు సంవత్సరాల క్రితం వివాహమైందనీ వీరు ఇరువురు హైదరాబాదులో నివాసం ఉంటున్నారు అని పర్వీన్ సాఫ్ట్వేర్ ఇంజనీరుగా విధులు నిర్వహిస్తూ ఉంది పర్వీన్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేది. అయితే పర్వీన్ తన భర్త టిప్పు సుల్తాన్ తో మనస్పర్థలతో రెండు రోజుల క్రితం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తూ, కళాశాల క్వార్టర్స్ లో ఉన్న తన సోదరి తాజ్ ఇంటికి వచ్చింది. ఒకపక్క ఆరోగ్య సమస్యలు మరోపక్క భర్తతో మనస్పర్థలు ఉండడంతో జీవితంపై విరక్తి కలిగి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన తన సోదరి ఎంతసేపటికి తలుపు తీయకపోవడంతో చుట్టుపక్కల ఉన్న వాళ్ల సహాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా పర్వీన్ అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ సీతారామిరెడ్డి ఎస్ఐ సుబహాన్ లు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై తాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

కడప క్రైం, నవంబరు 20, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది గురువారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ)పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహహింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :**
గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, క్రీడల్లో గెలుపొందిన వారికి గురువారం గ్రంథాలయంలో బహుమతులను ఎంపిడిఓ గంగయ్య, ఎంఈఓ ద్వారకనాథ్‌లు పంపిణీ చేశారు. ముగింపు సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపుదించుకునేందుకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు విజ్ఞానం పెంపుకోసం సెలవుదినాలు సాయంకాలం సమయాల్లో గ్రంథాలయాలకు విచ్చేయాలని గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్‌నాయక్ కోరారు. అనంతరం విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు నాగవేణి, శివప్రసాద్, శ్రీనివాసులు, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 300క్వింటాళ్ళు ఉలవులు పంపిణి

**కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :**



కురబలకోట మండలానికి 300క్వింటాళ్ళు రాయితీపై ఉలవులు మంజూరు అయ్యాయని ఏఓ వినుత తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ ఉలవులు పంపిణీ చేస్తామని తెలిపారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న రైతులకు వాటిని పంపిణీ చేస్తామన్నారు. మండలంలో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం ద్వారా రెండవ విడతలో 5463మంది రైతులకు రూ.2.73కోట్లు వారి ఖాతాల్లో ఈ నిధులు జమ అవుతాయని ఆమె తెలిపారు. పిఎం కిసాన్ ద్వారా రూ.2వేలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.5వేలు మొత్తం రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతుందని ఆమె తెలిపారు. అర్హులైన రైతులకు ఇదివరకు ఈ పథకం ద్వారా నిధులు జమ కాకపోతే అర్జీలు స్వీకరిస్తామని ఆమె తెలిపారు.

## రోడ్డు మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించండి

**కురబలకోట, నవంబర్ 20 ప్రభాతవార్త :**



అంగళ్ళు-సిటిఎం రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ట్రాన్స్‌పార్మర్లు రోడ్డు మధ్యలో ఉండడంత ఆ మార్గంలో వెళ్ళే వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు రద్దీ పెరుగుతోంది. ఎక్కువ జన సంచారం కూడా ఉంటోంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్లు గతంలో ఏర్పాటు చేసి కొన్ని వీదులకు విద్యుత్ సరఫరా ఇంటి కరెంటు కనెక్షన్లు ఇచ్చారు. వీటి వల్ల వాహనాలు మలుపులో తిరగడం వల్ల వాహనచోదకులు ఎప్పుడు ప్రమాదం సంబవిస్తుందనని భయాందోళనలకు గురవుతున్నారు. ఆ ప్రాంత వాసులు వాటిని తొలగించాలని గతంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు వాపోయారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రైతుకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**నిమ్మనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :**
రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. గురువారం నిమ్మనపల్లెలో కందూరు రోడ్డులో గల రైతు ఉత్పత్తి కేంద్రంలో రైతుకు అవసరమైన వరి విత్తనాల పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం అన్నదాత సఖీభవ నిధులు ప్రభుత్వం విడుదలచేసిందని, రైతుకు మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.

## బాస్ ఆవిర్బావ వేడుకలు ప్రారంభం

### డిసెంబర్ 20, 21 విజయవాడలో రాష్ట్రసభలు



జెండాను ఎగురవేస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :**
బాస్ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు గురువారం బెంగుళూరు రోడ్డులోని అంబేద్కర్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. బాస్ జాతీయ కన్వీనర్ పిటి ఎం శివప్రసాద్, రాష్ట్ర అధ్యక్షులు గణపతితో కలసి బాస్ జెండాను ఎగురవేశారు. ముందుగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ మహాశయుడు స్వప్నించిన కుల నిర్మూళన, రాష్ట్ర సోషలిజం సాధించడానికి, బౌద్ద సాంస్కృతిక జీవనం రాజ్యాధికారం లక్ష్యంగా 2012 డిసెంబర్ 20న అంబేద్కర్ సేన ఆవిర్బవించిందని తెలిపారు. ఇందులో భాగంగానే డిసెంబర్ 20, 21వ తేదీల్లో విజయవాడలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కెవి. రమణ, గణపతి, దొరస్వామి, నీరుగట్టురమణ, ముత్యాలమోహన్, బాలక్రిష్ణ, క్రిష్ణ క్రాంతి తదిలరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో ప్రెసిడెంట్ రామసుబ్బయ్యకు సన్మానం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు తాలూకా ఏపీఎన్జిఓ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బీసీ సామాజిక వర్గానికి చెందిన జె. రామసుబ్బయ్య యాదవ్ ఏకగ్రీవముగా ఎన్నికైన సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రముఖ నాయకులు ఆయన స్వగృహమునకు వెళ్లి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. సంబంధిత ఉద్యోగుల హక్కుల సాధన కొరకు నిరంతరము కృషి చేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ వెంకట కృష్ణయ్య యాదవ్,రాష్ట్ర గౌరవ సలహాదారులు నాగమల్ల శంకర్, కడప జిల్లా ఉపాధ్యక్షులు కాలే దేవానంద్,ముఖ్య సలహాదారులు కురువ పుల్లయ్య కమిటీ సభ్యులు తెల్లదాల వెంకటరమణ యాదవ్,పెద్దన్న యాదవ్ పాల్గొన్నారు.

## ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్‌గా పుల్లయ్య

**పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:**



ఎస్టి యు-79వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నికైన కె. పుల్లయ్య ను గురువారం బద్వేలు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు సాధు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె. బాలుడులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పుల్లయ్య ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారంలో ముందుండేవారని తెలిపారు. ఎస్టియు ఫ్యాప్టో, జేఏసీ సంఘాలు పిలుపునిచ్చే ధర్నా, నిరసన కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, సంఘ పురోభివృద్ధికి అంకితభావంతో పని చేసిన ఆయన రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. సన్మాన గ్రహీత కె. పుల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నుకునేందుకు సహకరించిన పోరుమామిళ్ల మండల ఎస్టి యు కార్యవర్గం, రీజియన్, జిల్లా, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యు ఓ మునెయ్య, ఉపాధ్యాయులు టి. జయరాములు, బి. వెంకటరామయ్య, కె. లక్ష్మిరెడ్డి, కె. శిరీష్, రాజారెడ్డి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీడ్ మల్లికార్జుననాయుడుకి వెల్లువులా పరామర్శలు

**మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :**



పరామర్శిస్తున్న దృశ్యం

అన్నదాత సుఖీభవ సభలో అస్వస్థతకు గురై చికిత్సలు పొందుతున్న తంబళ్ళపల్లె తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త సీడ్ మల్లికార్జుననాయుడును గురువారం పలువురు వెల్లువులా పరామర్శించారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్చి అయి స్వగృహంలో ఉన్న ఆయనను తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్‌ఎ.మస్తాన్‌లు పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఆయన గత 15ఏళ్ళుగా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. పార్టీ అధిష్టానం సీడ్ మల్లికార్జుననాయుడుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## వీఆర్‌ఏలతో రాత్రిపూట డ్యూటీలు వేయడం అన్యాయం

**సిద్ధవటం నవంబర్ 20 ప్రభాతవార్త**



జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో వీఆర్ఏలు పనిచేస్తున్నారని ,వారిని రాత్రిపూట కొన్ని ఎమ్మార్వో ఆఫీసులకు అనాథరైజేషన్‌గా వాచ్మెన్‌గా విధులు నిర్వహించమని ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదని వీఆర్ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటపతి, నాగేంద్ర, కోశాధికారి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.జిల్లాలో 36మండలాలు ఉన్నాయనిఅన్నిగ్రామాల్లో ,మండలాల్లో పట్టణాల్లో, గ్రామ సేవకులు పనిచేస్తున్నారని తెలిపారు. పని చేస్తున్న వీరికి తక్కువ వేతనాలు, ఎక్కువ శ్రమ రూపంలో ఉన్నదని ఆరోపించారు. అర్హులైన వారందరికీ వాచ్మెన్ ,అటెండర్, డ్రైవర్ విఆర్ఓ, తదితర ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కానీ ప్రమోషన్లు లేకుండా అనాథరైజేషన్‌గా వాచ్మెన్‌లాగా పని చేయమని ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదన్నారు. ఏదన్నా జరగరానిది జరిగినప్పుడు వీఆర్ఏలు బలి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక రాత్రిపూట వేస్తున్న డ్యూటీలను రద్దు చేయాలని జిల్లా అధికారులను విజ్ఞప్తి చేశారు. కనుక వీటిపైన జిల్లా అధికారులు విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఉద్యమం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త ;**



పొరగు వారి హక్కులు అనే నినాదంతో జమా అతె ఇస్లామి హింద్ నేటి నుంచి దేశ వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తోందని జమాతె ఇస్లామి హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యులు మొహిద్దీన్ తెలిపారు. జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిన్నారోడ్ లోని జమాఅత్ కార్యాలయం లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో స్వార్థం పెరిగిపోవడంతో ప్రజలకు తమతమ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయని, ఇరుగు పొరుగు వారి గురించి ఆలోచించే వారు కరువయ్యారని తెలిపారు. కనుక ఈ దృష్ట్యా జమాఅతె ఇస్లామిహింద్ పొరగు వారి హక్కులు అనే నినాదంతో నవంబర్ 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు 10 రోజుల ఒక దేశ వ్యాప్త ఉద్యమం నిర్వహిస్తున్నదని వివరించారు. ఈ పదిరోజులు తమ క్యాడర్ డోర్ టు డోర్ కార్యక్రమాలు, కరపత్రాలు ద్వారా, వాల్ పోస్టర్ల ద్వారా, సోషల్ మీడియా ద్వారా, లఘు చిత్రాల ద్వారా పొరుగు వారి హక్కులను తెలపడం జరుగతుందని తెలిపారు. తద్వారా ఒక ఆదర్శ సమాజం ఏర్పడే విధంగా కృషిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఉద్యమ కరపత్రాలను, వాల్ పోస్టర్లు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జమాఅత్ పట్టణ అధ్యక్షులు షఫివుల్లాహ్, కడప జిల్లా అధ్యక్షులు రహమతుల్లాహ్, స్థానిక ఉద్యమ కన్వీనర్ అబ్దుసమద్ తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర భారతిలో వైసిపి కోటి సంతకాల సేకరణ

**ప్రొద్దుటూరు నవంబర్ 20 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా వస్త్ర భారతి న్యూ వస్త్ర భారతి వివేకానంద క్లాత్ మార్కెట్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంతకాల సేకరణతో ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేలా కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టామని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కూటమి ప్రభుత్వం అటకెక్కించిందని రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వైసీపీ ప్రొద్దుటూరు మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్లదేసి జంగమయ్య యాదవ్ ఎస్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వనం చిన్న గంగాధర్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కోర్సుకు ఉచిత శిక్షణ

**ప్రొద్దుటూరు నవంబర్ 20 ప్రభాతవార్త**
ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రొద్దుటూరు గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కోర్సుకు 01.12.2025 నుండి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి రెడ్డి మరియు జిల్లా నైపుణ్య అధికారి విజయ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సాంకేతికతను ఉపయోగించి ఇండస్ట్రీ నిపుణుల ద్వారా శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమన్నారు. ఈ కోర్సుకు ఇంటర్ మరియు డిగ్రీ ఉత్తీర్ణులు అయి 18 సంవత్సరాల వయస్సు పైబడిన నిరుద్యోగ యువతీ-యువకులు అర్హులన్నారు. వివరాల కోసం 88862 97300 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## శిక్షణా తరగతులు ప్రారంభం



**గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త):**
మండల పరిషత్ సమావేశ మందిరంలో స్థానికీకరించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎల్ఎస్‌డీజీ)లోని థీమ్-5 పరిశుభ్రత మరియు పచ్చదనంతో కూడిన పంచాయతీ - క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్‌పై మూడు రోజుల శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన తొలి రోజు శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులకు, పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణతో పాటు పచ్చదనం పెంపు వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో మంచి పారిశుధ్య చర్యలు తీసుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెట్ల నాటకం, కాలనీ- వీధుల పరిశుభ్రత నిర్వహణ వంటి కీలక అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్, మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రస్ట్ అభివృద్ధికి రూ.10 వేలు ఆర్థికసాయం

**గాలివీడు, నవంబర్ 20(ప్రభాతవార్త):**



శ్రీ విక్రమాదిత్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అభివృద్ధి కోసం రాష్ట్ర దాసరి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ మారువేణి ఆనంద్‌కుమార్ రూ.10 వేలు విరాళంగా అందించారు. గురుకులంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షలలో మెరిట్ విద్యార్థులను ఆయన సత్కరించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారి విజయం కుటుంబంతో పాటు సమాజానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు వెంకటచలపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పంచాయతీ సుస్థిర అభివృద్ధిని సాధించాలి



**చిట్వేలి, నవంబర్ 20,ప్రభాతవార్త:**
సుస్థిర అభివృద్ధి తో పాటు పరిశుభ్రత పచ్చదనాన్ని ప్రతి పంచాయతీ సాధించాలని శ్రీకాళహస్తి ట్రైనింగ్ రిసోర్స్ అధికారి రమేష్ బాబు అన్నారు. గురువారం ఎంపీడీవో అధ్యక్షతన ఎంపీడీవో సభా ప్రాంగణంలో పంచాయతీ సర్పంచులకు,కార్యదర్శులకు థీమ్ 5 పచ్చదనం మరియు పరిశుభ్రతపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామపంచాయతీలు అన్ని పరిశుభ్రత సాధించే దిశగా పనిచేయాలన్నారు.చెత్తాచెదారం బయట పడవేయకుండా,బహిరంగ మలవిసర్జన చేయకుండా పంచాయతీ వారికి సహకరించాలని కోరారు.స్వాతంత్ర పోరాటం కన్నా సంపూర్ణ పారిశుధ్యం మిన్న అను గాంధీజీ మాటలను గుర్తుచేశారు. హరిత రాయబారుల ద్వారా పొడి చెత్త తడి చెత్తను వేరుగా సేకరించి, సంపద కేంద్రాలకు తరలించి తద్వారా సంపద సృష్టించాలన్నారు. పల్లెలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగానూ ఐశ్వర్యవంతులుగాను ఉంటారని అధికారి తెలియపరిచారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరిధర్, సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ ప్రతిభ



**వేంపల్లె:నవంబర్ 20:(ప్రభాత వార్త)**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక శ్రీ ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. దీంతో కరెస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో మహమ్మద్ ఇంతియాజ్, వెంకట ఉష, వెంకట లోహిత, పాఠశాల స్థాయిలో గీతిక, హర్షిత, కౌశిక, దివిజ, నీరజ్ కుమార్ రెడ్డిలు ప్రతిభ కనబరిచారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జ్ఞాపిక, ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రానించినప్పుడే భవిష్యత్‌కి పునాది వేసినట్లేనని కరస్పాండెంట్ అభిప్రాయపడ్డారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యం

**కేవీ పల్లె నవంబర్ 20 ప్రభాతవార్త:**



మండలంలోని అన్ని గ్రామా పంచాయతీల పరిశుభ్రతే లక్ష్యమని ఎంపీడీవో జి.. శివశంకర్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై సర్పంచ్లకు, ఉప సర్పంద్రకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈ నెల 22వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధం, వాటర్ ట్యాంకుల క్లీనింగ్, తాగునీటి సమస్య పైపులైన్ల మరమ్మతు పనులు చేపట్టాలని తెలిపారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి బంగారు. పంచాయతీ యాప్ వంటి పన్నులు కట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో యుగంధర్, ఈవో బ్రహ్మానంద రెడ్డి. పంచాయతీ కార్యదరుఖిలు తీసక జ్ఞానికేటర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు

**పెండ్లిమర్రి, నవంబరు 20, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పెండ్లిమర్రి కస్తూర్బా పాఠశాలలో గురువారం పెండ్లిమర్రి ఎస్సై మోహన్‌కుమార్ గౌడ్, తన సిబ్బంది మహిళలు మరియు బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు.

## ప్రతి విద్యార్థి గ్రంథాలయను సద్వినియోగం చేసుకోవాలి

**వేంపల్లె:నవంబర్ 20:(ప్రభాత వార్త)**



ప్రతి విద్యార్థి గ్రంథాలయం నీ సద్వినియోగం చేసుకివాలని పంచాయతీ అభివృధి అధికారి నాగభూషణ్ రెడ్డి పెరకున్నారు. గురువారం జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయఅధికారిని వనజ కుమారి ఆ ధ్యారం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేసినారు . గురువారం ఆ వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి హజరై మాట్లాడారు. విద్యార్థులు స్థానిక గ్రంథాలయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, జ్ఞానాన్ని పెంపోదించుకోవాలని కోరారు. గ్రంథాలయ ద్వారా విజ్ఞానం పెంచుకునేందుకు చక్కటి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సులోచన, చంద్రకళావతి, చంద్ర నాయక్, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**వేంపల్లి:నవంబర్:20:(ప్రభాత వార్త)**
చక్రాయపేటలోనీ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ముగింపు వేడుకలు ఘనంగా ముగిసిది. శాఖా గ్రంథాలయం చక్రాయపేట నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఆ శాఖ గ్రంథాలయఅధికారి రాజశేఖర్ ఆధ్యారం లో ముగింపు వేడుక కార్యక్రమానికి బి జే పి.నాయకుడు ,గండి క్షేత్రం సభ్యుడు .రామచంద్రారెడ్డి ,తెలుగుదేశం పార్టీ నాయకులు బి.డి.సి.నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి,బి. డి.సి. నిర్వాహకులు,ఎం.రామసుబ్బయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ఉపాధ్యాయులు సురేష్ , జనార్ధన్,అతిధులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వా రోత్సవాల సందర్భముగా గ్రంథాలయ అధికారి ఎ. రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలు, వకృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు రకరకాల పోటీలు నిర్వహించడం జరిగింది వాటిల్లో విజేతలైన వారికి ఈ ముగింపు వేడుకల్లో బహుమతులు ప్రదానం చేయడం జరిగినది.

## భద్రత నియమాలు పాటిద్దాం ప్రమాదాలను అరికడదాం

**బద్వేలు, నవంబర్ 20, ప్రభాతవార్త**



శ్రీ బిజీవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్2 ఆధ్వర్యంలో రోడ్డుపై అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య 50 మంది వాలంటీర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో భాగంగా నాలుగవ రోజు పెద్దిరాజుపల్లిలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రాణం చాలా విలువైనదనీ, రహదారి నిబంధనలు పాటించకుండా అతి వేగంగా వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అందువలన రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను అరికడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వాలీంటీర్ల తో పాటు గ్రామ ప్రజలు కుడా పాల్గొని జయప్రదం చేశారు.

## బేటీ బచావో.. బేటీ పడావోపై చైతన్య సభ

**పెండ్లిమర్రి, నవంబరు 20, ప్రభాతవార్త:**



నందిమండలం గ్రామ పంచాయతీలో గురువారం మండల స్థాయిలో బాల్య వివాహాల నివారణ మరియు బాలల రక్షణ (బేటీ బచావో, బేటీ పడావో)పై చైతన్య సభను మండల ఐసీడీఎస్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాంతమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని మీకు దగ్గరలో బాల్య వివామాలు జరుగుతున్నట్లు తెలిస్తే హెల్ప్‌లైన్ 1098, వనిత హెల్ప్ లైన్ 181, పోలీసు హెల్ప్‌లైన్ 100కు సమాచారం తెలపాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పించారు. మండల టీడీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ఆపడానికి నా వంతు కృషిగా ప్రయత్నం చేస్తున్నానన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షంషాద్ బాల్య వివాహాల రహిత ఏపీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గజ్జలవాండ్లపల్లెలో వీధిలైట్లు ఏర్పాటు

**కలికిరి, నవంబరు 20, ప్రభాతవార్త:**
మండలంలోని మర్రికుంటపల్లె గ్రామ పంచాయతీ గజ్జలవాండ్లపల్లెలో గురువారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి గంగాదేవీలు గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామంలో వీధిలైట్లు మరమ్మతులకు గురై వెలగకపోవడంతో స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో లైటు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది.

## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన మంత్రి

**సంబేపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త**



మండలంలోని శెట్టిపల్లి గ్రామం నర్సారెడ్డిగారిపల్లెలో ఉండే మండల టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మాజీజెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి నీ గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు డా.లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, టిడిపి యువ నాయకులు మోర్య రెడ్డి మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, దుద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, సహదేవరెడ్డి మండల, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విజేతలుగా నిలవాలి



**వేంపల్లె:నవంబర్:20:(ప్రభాతవార్త)**
విధ్యార్థులు తమ ప్రతిభతో అన్ని రంగాల్లో విజేతలుగా నిలవాలని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. వేంపల్లె శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు నందిని, గౌరిదేవి, తనుశ్రీ, పూర్ణిమ, సుచిత్ర, చరణ్ లు విజేతలుగా నిలిచి ప్రశంస పత్రాలు, బహుమతులు పొందారని కరెస్పాండెంట్ తెలిపారు. అనంతరం ఆ విద్యార్థులను ప్రోత్సాహం అందించి, ఘన సన్మానం చేశారు. ఈ విజయాలు సాధించడం గర్వకారణం అని, మరిన్ని విజయాలు సొంతం చేసుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలను సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**
షేక్ ప్రసాద్ తండ్రి షేక్ హుస్సేన్ డోర్.నెం 8/477, యూనాది కాలనీ, కడప, వైఎస్ఆర్ కడప జిల్లా, ఏపీ. నా ఒరిజినల్ డాక్యుమెంటు లను పోగొట్టుకున్నాను. సర్వే నెం: 4/5, తిలక్ నగర్, అక్కాయపల్లి, కడప.
లింక్ డాక్యుమెంట్స్ నెం: 1156/2025, లింక్ డాక్యుమెంట్స్ నెం: 2842/2025, 2286/2003. ఎవరికైనా కనబడితే పైన ఉన్న చిరునామాకు తెలియజేయండి.

**CHANGE OF NAME**
I, SHAIK NOORI BEGUM, W/o SHAIK MAHAMMED RAFI, residing at D.No.51/13-1, Raveendra Nagar, Kadapa, YSR Kadapa District, Andhra Pradesh-516002. I Declare that in my passport my husband name was mentioned as MOHAMMED RAFI SHAIK instead of SHAIK MAHAMMED RAFI so please to correct my husband name as per my husband passport records.

## స్థానిక సంస్థలకు సిద్ధం కావాలి : బిజెపి

కాశినాయన నవంబర్ 20 ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కడప జిల్లాలోని అన్నీ మండలాల్లో, పంచాయతీలలో బిజెపి పోటీ చేస్తోందని, అందుకు కార్యకర్తలు, నాయకులు సంసిద్ధంగా ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంగనపల్లె గ్రామంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీజేపీ పార్టీ గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఓటరును, కార్యకర్తలను బీజేపీ పార్టీలోకి ఆహ్వానించి అందరిలో చైతన్యం కలిగించి పునాదులు వేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలన్నారు. బీజేపీ కాశినాయన మండల అధ్యక్షుడుగా నారాయణరెడ్డి బీజేపీ పార్టీ కాశినాయన మండల అధ్యక్షుడుగా వరికుంట్ల గ్రామానికి చెందిన బిజేవేముల నారాయణరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు పుప్పాల శ్రీనాథ్‌రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీను, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తుప్పులూరి రామ సుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్, అసెంబ్లీ కన్వీనర్ కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి, బిజెపి నాయకులు బసిరెడ్డి భాస్కర్‌రెడ్డి వంకెల వెంకట రమణారెడ్డి, ఎదురు భాస్కర్‌రెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణచారి, పోరుమళ్ళ మండల అధ్యక్షుడు నాగేంద్ర బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను

## టెట్ నుండి మినహాయించాలి

బద్వేలు అర్బన్ నవంబర్ 20 : ప్రభాతవార్త :



ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి పూర్తిగా వెసులుబాటు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బద్వేలులోని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి టెట్ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలన్నారు. దీని కోసం సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు ప్రకటించిందని, అయితే ఇంతవరకు రివ్యూ పిటిషన్ వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున వెంటనే రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు యుటిఎఫ్ పోరాట కార్యక్రమాల్ని చేపడుతున్నదన్నారు. ఇందులో భాగంగా ఈనెల 20 నుంచి 27 తేదీ మధ్యలో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు చట్ట సవరణ చేసేలా ప్రయత్నించాలని కోరుతూ వినతి పత్రాలు అందిస్తున్నామన్నారు. జనవరి 29న టెట్‌తో పాటు పలు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ బద్వేల్ మండల ప్రధాన కార్యదర్శి కె.సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరదాసరి క్రిస్టఫర్, ఎస్.ఎం.డి.గౌస్ పాల్గొన్నారు.

## ఓబులమ్మతల్లికి ప్రత్యేక పూజలు

సిద్ధవటం నవంబర్ 20 ప్రభాతవార్త



గ్రామ శివారులోని ఓబులమ్మ తల్లి అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులో వెలిసిన ఓబులమ్మ తల్లి అమ్మవారికి గురువారం మహిళ పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక వనభోజనాల సందర్భంగా అమ్మవారికి పసుపు కుంకుమతో వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, ఎగువపేట ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలం

బద్వేలు అర్బన్ ,నవంబర్ 20 , ప్రభాతవార్త





గురువారం బద్వేలు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ బద్వేలు ఏరియా సమితి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడుగు మస్తాన్ మాట్లాడుతూ ఏపి ప్రభుత్వ శాఖల్లో ఏఏ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే అంశం కూటమి ప్రభుత్వానికి క్లారిటీ లేదన్నారు. గత ప్రభుత్వం చేసినటువంటి తప్పే కూటమి ప్రభుత్వం కూడా చేస్తుందని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి యువతను మోసం చేసిందని అధికారం వచ్చాక 16 వేల డీఎస్సీ పోస్టులకే పరిమితమైందని, గ్రూప్ 1 గ్రూప్ 2. గ్రూప్ 4 విద్య రంగ ఉద్యోగాలు పోలీస్ మరియు డిఫెన్స్ ఉద్యోగాల సంగతేంటి అని. ఉద్యోగాలైనా కల్పిస్తాం లేదా నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. అనంతరం ఏఐవైఎఫ్ బద్వేల్ ఏరియా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం ఏఐవైఎఫ్ నాయకులు శంకర్, బ్రహ్మం, సుజన్ కుమార్, హరి పాల్గొన్నారు.

## ఎస్టియు మండల సర్వసభ్య సమావేశం

పెనగలూరు నవంబర్ 20 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జెడ్‌పిహెచ్ స్కూల్‌లో మండల అధ్యక్షులు బి .వి.రాఘవ రెడ్డి అధ్యక్షతన ఎస్‌టియు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్‌టియు మండల అధ్యక్షులుగా కొన్నేపాటి మల్లికార్జున ప్రధాన కార్యదర్శిగా ఆవుల రాము ఆర్థిక కార్యదర్శిగా బిట్టా శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది. ఈ ఎన్నికల పరిశీలకులుగా ఎస్టియు జిల్లా మాజీ అధ్యక్షులు పిల్లి రామకృష్ణ, ఏఐఎస్‌టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అల్లం అశోక్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యానాదయ్య జిల్లా కౌన్సిలర్లు జి.శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, సురేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.జయరామయ్య, రీజినల్ కో కన్వీనర్ వి.శివారెడ్డి, ఎం.శేషారెడ్డి, కె వి.రమణయ్య, శ్రీనివాసులు, వేణుగోపాలరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల కోసం నిత్య పోరాటం

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త

ఉపాధ్యాయ సమస్యల కోసం నిత్యం టిఎన్‌యుఎస్ ( తెలుగునాడు) ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య పేర్కొన్నారు. గురువారం ఏపీ మోడల్ స్కూల్ జెడ్పి ఉన్నత పాఠశాల జడ్పీ బాలికల పాఠశాల దీన్నెపాడు జాండ్రపల్లి హైస్కూల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మధ్యకాలంలోనే ఒక డిఏ ఇచ్చిందని మరిన్ని డిఏ ఇచ్చేందుకు కృషి చేస్తామన్నారు అంతే కాకుండా ఉపాధ్యాయ సమస్యల కోసం వెన్న వెంటనే ఉండి అందరి సమస్యలు పరిష్కారం కోసం ముందు ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వీరాంజనేయులు ట్రెజరీ సుధాకర్ నాయక్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు సంక రవికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు చేయిస్తున్న తెలుగు నాడు సంఘం ఉపాధ్యాయులు

## ఉచిత పశు వైద్య శిబిరానికి స్పందన

తంబళ్లపల్లె నవంబర్ 20 ప్రభాతవార్త ః



మండలంలోని రేణుమాకులపల్లి పంచాయతీ దండువారి పల్లెలో గురువారం జరిగిన ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు మండల పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు. ఉదయం పశు వైద్య శిబిరం తంబళ్లపల్లె ఏడి డాక్టర్ సుమిత్ర ప్రారంభించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 36 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు, 95 పశువులకు బూటాక్స్ పిచికారి, 46 దూడలకు నట్టల నివారణ మందు పశువైద్య నిపుణులు సహాయ సంచాలకులు కళ్యాణ్ వెంకటేష్, డాక్టర్ ఇందులు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భ కోశ వ్యాధుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేవిఓలు శ్రీనాథ్, హేమాపతి రెడ్డి, పశు వైద్య సహాయకులు శ్రీనివాసరెడ్డి, శిరీష, దేవేంద్ర, పూర్ణిమ,రమేష్, నాగార్జున పాడి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గ్రంథాలయవారోత్సవాలు

పులివెందుల, నవంబర్ 20 , ప్రభాత వార్త :



బహుమతులు అందిస్తున్న దృశ్యం

పులివెందుల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (అహోబిలాపురం)లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్‌రావు, రామానాయుడులు ముఖ్య అతిదులుగా విచ్చేసి విద్యార్థులకు గ్రంథాలయాల విశిష్టత, ఉపయోగాలు గురించి వివరించారు. ముగింపు సందర్భంగా పులివెందుల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులు కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణకిషోర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, లక్షి మ్మరెడ్డి, అశోక్, అన్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో స్వామిత్వ గ్రామసభ

రామసముద్రం, నవంబర్ 20 ప్రభాతవార్త





పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ సచివాలయంలో గురువారం సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు అధ్యక్షతన మండల డిప్యూటీ ఎంపీడీవో ఎస్ఏ గఫూర్ ఆధ్వర్యంలో స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు, పంచాయతీకి ఏదరయ్యే సమస్యలకు తక్షణమే స్పందిస్తానని, ప్రజావసరాల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాననీ హామీ ఇచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, రెడ్డి శేఖర్ మాట్లాడుతూ గ్రామసభలు భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మార్గదర్శకాలు అవుతాయని గ్రామపంచాయతీ ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తామన్నారు. డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ఇంటి యజమానులకు వారి ఇంటి ఖాళీ స్థలము మరియు ఇంటి నిర్మాణంతో కొలతలు తీసి నోటీసులు పంపిణీ చేసి వాటిలో గల కొలతలు సరిచూసుకొని ఏవైనా అభ్యంతరములు ఉంటే గ్రామసభలో రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గఫూర్ పంచాయతీ సెక్రటరీ సాకేమ్మ,సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు వెంకటరమణారెడ్డి, రెడ్డిశేఖర్, ఆకుల శివ, విఆర్ఏ హరి సచివాలయ సిబ్బంది రెడ్డిశేఖర్, శ్వేత, సురేంద్ర దేవన్న, తలారి అమర, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు విద్యార్థి

రామసముద్రం నవంబర్ 20 ప్రభాతవార్త



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన అండర్ 17 హాకీ ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మట్ల వారిపల్లె జడ్పీ హైస్కూల్‌లో 9 వ తరగతి విద్యార్థిని టి. శ్రవంతి రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటరమణ నాయుడు, పి. డి పార్థసారధి, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని శ్రవంతి రాష్ట్ర స్థాయిలోను అత్యుత్తమ ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు.

తంబళ్లపల్లె నవంబర్ 20 ప్రభాతవార్త ః



స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారోత్సవాలలో వ్యాసరచన, మ్యూజికల్ చైర్స్, ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, హై స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జిలానిభాష, ఉపాధ్యాయులు రెడ్డప్ప రెడ్డి, హేమలత, వెంకటరమణ, స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, పద్మావతి, సుగుణమ్మ, సాజిదా బేగం, గౌసియా, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెకు రైతు భరోసా రూ 5.57 కోట్లు

తంబళ్లపల్లె నవంబర్ 20 ప్రభాతవార్త ః

మండలం లోని రైతులకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రూ 5.57 కోట్లు రైతుల ఖాతాలో జమైనట్లు ఎంపీఈఓ లు సురేష్, రెడ్డిశేఖర్, సుధాకర్ లు తెలిపారు. మండలంలోని 8973 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకంలో 5000 చొప్పున రూ 4.14 కోట్లు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా 2000 చొప్పున రూ 1.43 కోట్లు నిధులు విడుదలైనట్లు చెప్పారు. ఇంకా రైతుల ఖాతాలో రైతు భరోసా పడని రైతులు తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తామని వారు విలేకరులకు తెలిపారు.

## క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై శిక్షణ

చిన్నమండెం నవంబర్ 20 ప్రభాతవార్త:





మండలంలోని మండల ప్రజా పరిషత్ సభ భవనంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆదినారాయణ, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన థీమ్ 5లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ మీద శిక్షణ కార్యక్రమమును పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్లకు మరియు ఉపసర్పంచ్లకు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ గ్రీన్‌పై తీసుకోవాల్సి న చర్యలపై అవగాహన కల్పించారు. అలాగే శుక్రవారం చిన్నమండెం గ్రామ పంచాయతీకి సంబంధించిన వార్డులలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో థీమ్5 కి సంబంధించి క్లీన్ మరియు గ్రీన్ విలేజ్ కార్యక్రమం జరపడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల స్థాయిలో మండల క్విజ్ పోటీలు

సుండుపల్లె, నవంబర్ 20, ప్రభాతవార్త :



మానవతా సంస్థ ఆధ్వర్యంలో మండల ప్రాథమిక పాఠశాల నందు బెస్తవారం నిర్వహించిన మండల స్థాయి పోటీలలో అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయవరం వారు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మసముద్రం తెలుగు ద్వితీయ స్థానాన్ని, మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ తిమ్మసముద్రం తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగిందని మానవతా సభ్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, హరికుమార్, నరసింహులు, శంకర్‌నాయక్, దేవలనాయక్, మణి, వెంకటరమణ, మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ నాయక్ పాల్గొన్నారు. ఈ పోటీలో విజేతలకు బహుమతులు ఈనెల 30వ తేదీన మానవతా నెలవారీ సమావేశంలో ఇస్తారన్నారు.

## పరిశుభ్రత పచ్చదనంపై శిక్షణా కార్యక్రమం

మైదుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

సుస్థిర అభివృద్ధి లక్ష్యం థీమ్ 5 పరిశుభ్రత మరియు పచ్చదనం కలిగిన గ్రామ పంచాయితి అంశంపైన మైదుకూరు మండలంలోని అందరూ గ్రీన్ అంబాసిడర్లను, గ్రీన్‌గార్డ్‌లను గంజికుంట గ్రామ పంచాయితిలోని 7 గ్రామాల నందు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నేడు నిర్వహిస్తూ,అలాగే ఒకరోజు ట్రెనింగ్ కార్యక్రమమును గంజికుంట పంచాయితి ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ నందు పరిశుభ్రత పచ్చదనంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామ ప్రజలందరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఇండ్లు,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటి భవిష్యత్తు తరాలకు ఆరోగ్య కరమైన భవిష్యత్తును అందజేయాలని ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంనకు ఎంపిడిఓ కె.వి. శ్రీధర్ నాయుడు, డిప్యూటీ ఎంపిడిఓ ఫ్లొరెన్స్ ఫిబి, పరిపాలన అధికారి నాగేంద్ర బాబు, మరియు వివిధ గ్రామ పంచాయితిలు పంచాయితి అభివృద్ధి అధికారులు, పొదుపు సిఆర్పిలు హాజరు కానున్నారు.

## ఆర్టీపీపీ కాలుష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలి

యర్రగుంట్ల నవంబర్ 20 ప్రభాతవార్త;



మండలంలోని కలమల్ల గ్రామంలో ఆర్టీపీపీ నుండి వస్తున్న కాలుష్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని గురువారం గ్రామ ప్రజలు సెక్టార్ అండర్‌టేకింగ్స్ కమిటీ చైర్మన్ రవికుమార్‌కు వినతి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తీవ్రమైన బూడిద,కెమికల్ కాలుష్యం ఏర్పడి ప్రజలు శ్వాసకోశ సమస్యలు, నీటి కలుషణం, పంటల నష్టం వంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని కమిటీ సభ్యులకు వివరించారు. 600 మెగావాట్ల ప్లాంట్ నుండి విడుదలవుతున్న బూడిద మిశ్రమం వంకలోకి చేరడం వల్ల గత వర్షాకాలంలో గ్రామం మొత్తం మునిగిపోయిన దుస్థితిని ప్రజలు కమిటీకి తెలియజేశారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన, బూడిద నీటిని అరికట్టేందుకు ప్రత్యేక డ్రెయిన్ నిర్మాణం, పర్యావరణ కాలుష్య నివారణపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఒక్క కలమల్ల గ్రామమే కాకుండా చుట్టుపక్కల ఉన్న ముద్దనూరు,యర్రగుంట్ల,ప్రొద్దుటూరు మండల ప్రజలు ఈ బూడిద వల్ల అనారోగాల పాలవుతున్నామని కావున బూడిద రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకొని శాశ్వత పరిస్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 22,23న రాష్ట్రస్థాయి సమావేశం

రాజంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త



ఈనెల 22 23న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి 67వ సభ్య సమావేశం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన డాక్టర్ బాలరాజు తెలిపారు. గురువారం స్థానిక ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజంపేట వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ వీరయ్య ,డాక్టర్ శ్రీహరితో కలిసి ఆయన మాట్లాడారు. రాజంపేటలో రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరగడం గర్వ కారణంగా ఉందన్నారు. వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను రెండు రోజుల సమావేశంలో చర్చిస్తామన్నారు. సమావేశంలో పాల్గొనేందుకు ఇప్పటికే 700 పైబడి వైద్యులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. రెండు రోజుల సమావేశంలో అఖిలభారత మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు దిలీప్ బన్సాలి, ఏపీ మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నందకిషోర్ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి సమావేశం రాజంపేటలో నిర్వహించడం ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అయినా రాష్ట్ర అధ్యక్షుడిగా రాజంపేట లాంటి చిన్న పట్టణానికి చెందిన వైద్యుడు ఎంపిక కావడం వల్ల ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇక్కడే సమావేశం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వైద్యులకు మీడియాకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళలకు నైపుణ్య శిక్షణా కార్యక్రమం

తొండూరు నవంబర్ 20 ప్రభాతవార్త :

డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొండూరులోని గ్రామీణ మహిళలకు వివిధ వృత్తులకు సంబంధించిన నైపుణ్యత సాధించడం ఎలా అనే అంశంపై తొండూరులోని డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ వ్యవసాయ క్షేత్రంలో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్, ఇండిపెండెంట్ సైంటిస్ట్ రామిశెట్టి శివశంకర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలు వివిధ అంశాలలో నైపుణ్యత సాధికారత సాధించాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఆవు పెడతో ఎన్నో రకాల వస్తువులు తయారు చెసి వాటిని విక్రయించడం వల్ల గ్రామీణ మహిళకు ఆర్థిక స్వయం సమృద్ధితో పాటు వారు సామాజికంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఆవు పెడతో దీపాలు, దేవుడి బొమ్మలు,రాఖీలు, పిడకలు, ఇటుకలు, యాంటీ రేడియేషన్ చిప్స్, ఎయిర్ ప్యూరిఫై చిప్స్,దూపం అంతేకాకుండా ఘన జీవామృతం, వంట చెరకుగా ఉపయోగించ వచ్చు అని తెలియజేశారు. ఇవన్నీ పర్యావరణ అనుకూలమైన, ప్రకృతి స్నేహ పూర్వక మైనవనీ, అంతే కాకుండా దీని వలన సాంప్రదాయ గ్రామీణ చేతిపనుల నైపుణ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘం మహిళలు పాల్గొన్నారు.

## మహిళా స్నేహపూర్వక పంచాయతీగా జాండ్ల

పీలేరు, నవంబర్ 20 ప్రభాతవార్త:

మండలంలోని కాండ్ల గ్రామ పంచాయతీ ఆదర్శ మహిళా స్నేహపూర్వక పంచాయతీకి ఎంపికైనట్లు సర్పంచ్ వై. నీలిమ అన్నారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు తోపాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడంలో జాంగ్ల గ్రామ పంచాయతీ రెండో సారి ఆదర్శ మహిళా స్నేహపూర్వక పంచాయతీగా ఏకవడం తమకు గర్వకారణమన్నారు. అందరి సమీపై సహకారంతో గ్రామ పంచాయితీని మరింత అభివృద్ధి పథంలో నజేపించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గూడరేవుపల్లె సర్పంచ్ నందు జగన్ మోహన్ రెడ్డి సంచాయతీ కార్యదరి గృతుల్లా తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమం

ముద్దనూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:



మహిళలు ఏదైనా విపత్కర సమయాలలో తమ సొంత రక్షణ ఎలా పొందాలని స్థానిక సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో గురువారం మహిళలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, మహిళలు పని ప్రదేశంలో, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో, మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అత్యాచారాల పైన ఎప్పటికప్పుడు అప్రమత్తంగా మెలగాలని విపత్కర సమయాలలో తమ చరవానిలో శక్తి యాప్ మరియు 100,112, వంటి అత్యవసర నెంబర్లను అందుబాటులో ఉంచుకొని అత్యవసర సమయాలలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు కార్యాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయండి

పీలేరు నవంబర్ 20 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న తహసిల్దార్ పాములేటి

ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీజీఆర్ఎస్ అర్జీలు తీసుకోవటమే కాకుండా పరిష్కరించేందుకు చొరవ చూపాలని వాల్మీకిపురం తహసిల్దార్ పాములేటన్నారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో విలేజ్ రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న రీ సర్వే భూములపై పూర్తిగా అవగాహన కల్పించుకొని ఎటువంటి అవకతవకలకు పాల్గొనకుండా రైతుల సమస్యలను పరిష్కరించాలని అదే విధంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో పేద ప్రజలు సమస్యలపై ఇచ్చిన అర్జీలను పూర్తిగా పరిష్కరించి వారికి న్యాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి పరిష్కరించాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోనని తహసిల్దార్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ మండల సర్వే విలేజ్ రెవెన్యూ అధికారులు విశ్వనాథం వెంకటరమణ శివశంకర్ తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు అందజేత

కేవీ పల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త:



ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు వితరణ చేస్తున్న దృశ్యం

శ్రీసాయి నారాయణ సేవ ట్రస్టు తరుపున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఉచితంగా రెండు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి మాలతికి అందజేశారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే నిరుపేదల వైద్యం కోసం ఈ ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను ఉపయోగించాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాలతి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఆసుపత్రికి వచ్చే నిరుపేదల ఆరోగ్యం కోసం ఉపయోగించే కాన్సంట్రేటర్లను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు గౌతమి. సూపర్వైజర్ సుధాకర్, నాయకులు చింతల ఆనందరెడ్డి, ఉపసర్పంచి కేశవరెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా రైతులకు ఒరిగిందేమీ లేదు..

కడప కార్పొరేషన్ నవంబర్ 20 ప్రభాతవార్త:





ఏపీ సీఎం చంద్రబాబు పర్యటనతో కడప జిల్లా రైతన్నలకు ఒరిగిందేమీ లేదనీ.. కొంతమంది సెలెక్టివ్ రైతులనతో మాత్రమే సీఎం పర్యటన పెండ్లిమర్రిలో చీకటిలా సాగిందని వైసిపి కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఎద్దేవ చేశారు. గురువారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక పుడమి పుత్రులను విస్మరించారని విమర్శించారు. విత్తనాలు, ఎరువుల సరఫరా లేదు, పంటలకు మద్దతు ధర ఇవ్వలేదు, క్రాప్ లోను లేదు, పంట నష్టం ఇవ్వనేలేదు, అరకొరగా పండిన పంటకు మద్దతు ధర లేదు, తుఫాన్ లో నష్టపోయిన రైతన్నలను ఆదుకొననేలేదని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం దాదాపు 7 లక్షల మంది రైతులకు అందనే లేదన్నారు. ప్రభుత్వం కర్షకులకు చేయబోయే మేలు గురించి ఊసే ఎత్తలేదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్ పాకా సురేష్, వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి సునీల్ కుమార్, నాయకులు ఇలియాజ్, యానాదయ్య, డా. నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20 ప్రభాత వార్త





స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్లోని స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. వారోత్సవాలు సందర్భముగ ముఖ్య అతిథులుగా ఎస్టిఓ తిరుపతి స్వామి మాట్లాడుతూ గ్రంథాలయానికి వస్తే క్రమశిక్షణ అలవడుతుందని, విజ్ఞానం వస్తుందని, గొప్పవారుగా,మేధావులుగా తయారవుతారని సాధారణ వ్యక్తులైన అబ్దుల్ కలాం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుస్తకాలు చదివి మేధావులయ్యారన్నారు. అన్ ది రీసెంట్ మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం గీత మాట్లాడుతూ పుట్టినప్పుడు తల్లి సంతోషపడుతుందని పెరిగితే తండ్రి గర్వపడేలా, జీవిస్తే సమాజం ఇష్టపడేలా, చస్తే శత్రువు కూడా కన్నీరు పెట్టేలా బ్రతకాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక రచయితలు గజ్జల వెంకటేశ్వర రెడ్డి, జింకసుబ్రహ్మణ్యం, రిటైర్డ్ హెచ్ఎం గోపీనాథ్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ చాదామునిశేఖర్ రెడ్డి, జెవివి కన్వీనర్ చంద్రశేఖర రావు పాల్గొన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

## దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న బీజేపీ

పులివెందుల నవంబర్ 20, ప్రభాత వార్త :



దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యాన్నీ బీజేపీ నాశనం చేస్తోందని చిన్న పిల్లలను అడిగిన బీజేపీ ఈవీఎంలు ట్యాపింగ్ చేసే అధికారంలోకి వస్తోందని చెబుతారు అని ట్యాపింగ్‌తో పబ్బం గడుపుకునే బీజేపీ తమ వైసిపి నాయకులను విమర్శించే స్థాయి లేదు అని, సమయం వస్తే పిల్లలమో పులులమో తెలుస్తుందని వైసీపీ నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, హేమాద్రి రెడ్డిలు అన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆది చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. వైఎస్ కుటుంబీకులపై ఆది ఇష్టానుసారం విమర్శించడం తగదన్నారు. మాట్లాడే ముందు ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, వైసీపీ నాయకులు హేమాద్రి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టాంకర్ బోల్తా - డ్రైవర్‌కు స్వల్పగాయాలు

తొండూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :

మల్లేల గ్రామానికి సమీపంలో గురువారం సిమెంట్ టాంకర్ లారీ బోల్తా ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తోటి డ్రైవర్లు స్పందించి అతడిని వెంటనే పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లారీ బోల్తా కారణంగా కొంతసేపు రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. అయితే పోలీసులు, గ్రామస్థులు కలిసి వెంటనే మార్గం క్లియర్ చేసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

రాజంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త

ఆరోగ్య సమస్యలను కార్పొరేట్ ఆసుపత్రుల్లో పరిష్కరించుకునేందుకు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన 11,67,513 ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చేయూతగా నిలుస్తుందని ఆయన తెలియజేశారు.అనంతరం మేడా అంకమ్మ 76,736, నర్సాపురం యానాదయ్య 56,441, ఆవుల లక్ష్మీదేవి 13,350, షేక్ పారిజాన్ 1,43,502, దేరంగుల లక్ష్మీదేవి 41,400, తప్పేన రామయ్య 11,000, షేక్ మస్తాన్ షేక్ రహమత్ బి 29,162 ,దీ.రెహమాన్ ఇషాక్ 76,358, కందుకూరి శ్రీనివాసాచారి 27,219, చౌడమ్ మహేశ్వర్ 35,000, కాలూరి అమీర్ భాష 85,000, అక్క రాజు పార్థసారథి 18,000,వెలిగండ్ల నాగమణి 66,935, బండారు కృష్ణయ్య 80,000, మాస సావిత్రమ్మ 25,000, పెద్దినేని శ్రీరాములు 1,00,567, సోమర్ మల్లేషమ్మ 81,000, లక్ష్మాపురం నాగజ్యోతి 25,000, భీమిశెట్టి ఆదిలక్ష్మి 1,50,843, నాగలపాటి శంకరమ్మ 25,000కు సంబంధించి



..11,67,513 ల చెక్కులను పంపిణీ చేశారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్,యూనిట్ ఇంచార్జ్ తేజాల ఆనంద్,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రాంనగర్ నరసింహ,పాండురాజు,సిద్ధవటం నాగ మునిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుపాటి వెంకటేశ్వర్లు,దాసరి కళాధర్,ఎన్ సురేందర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం



చిన్నమండెం నవంబర్ 20 ప్రభాతవార్త:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రంథాలయంలో బహుమతుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు .చిన్నమండెం శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి విద్యార్థి నీ విద్యార్థులకు పలు రకాల వ్యాసరచన డ్రాయింగ్ గేమ్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకి ఉర్దూ స్కూల్ నందు గురువారం హెచ్ఎం షేక్ తాజుద్దీన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకుని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మేధాశక్తి పెరుగుతుంది కాబట్టి మీరు అనుకున్న లక్ష్యాలకు చేరుకుంటారు సమాజానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని తల్లిదండ్రులకి గురువులకి ఈ సంతోష్ పడతారని కొనియాడారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



మైదుకూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ముగింపు కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనం, పత్రికలు ప్రతిరోజు అలవాటు చేసుకోవాలని, వార్త పత్రికలు పోటీ ప్రపంచంలో విలువైన సమయాన్ని సెల్ ఫోన్ మరియు టీవీలకు వెచ్చించి మీ జీవితాలను పాడు చేసుకోకుండా దగ్గర్లో ఉన్న గ్రంథాలయాలకి వెళ్లి మంచి మంచి పుస్తకాలు, వార్త పత్రికలు చదవడం వల్ల విజ్ఞానంతో పాటు ఆనందం ఆరోగ్యం సంపాదించుకోవచ్చునన్నారు. గ్రంథాల వారోత్సవాల సందర్భంగా బాలుర మరియు బాలికల పాఠశాలల నందు నిర్వహించిన వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాముడు, గ్రంథాలయ నిర్వాహకుడు మనోహర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార కోసమే ప్రజాదర్బార్



ప్రజల నుంచి సమస్యలు వింటున్న బీటెక్ రవి

పులివెందుల నవంబర్ 20, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి అన్నారు.గురువారం పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు.ప్రజా దర్బార్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. ప్రజల నమ్మకానికి నిలబడటం, వారికి అందుబాటులో ఉండి వేగంగా స్పందించడం ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యమని భావిస్తూ, ప్రతి పిటిషన్‌ను అత్యంత బాధ్యతతో స్వీకరించారు. ఇంచార్జ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

బద్వేలు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త

దివ్యాంగులకు ఫిజియోథెరపీ చికిత్స అందించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని ఫిజియోథెరపీ వైద్యులు షేక్ మహబూబ్ పీర్ అన్నారు. గురువారం పట్టణంలోని భవిత కేంద్రంలో పలువురు చిన్నారులకు ఆయన పలు రకాల ఫిజియోథెరపీ చికిత్సలు అందించారు.చికిత్సల గురించి ఆయన తెలియజేస్తూ ఫిజియో థెరపీకి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నామని. కొంతమంది చిన్నారులు పలు రకాల లోపాలతో జన్మిస్తారనీ వారిలో మెడ నిలబడకపోవడం, కూర్చోలేకపోవడం, కాళ్ళు వంకరగా ఉండటం ఇలా అనేక రకాల సమస్యలకు చికిత్సలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని బద్వేలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఐఈఆర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహించబడుతుందని, ఈ మంగళవారం ఒక ప్రత్యేక కార్యక్రమం ఉండటంతో దానీని గురువారానికి వాయిదా వేసినట్లు తెలిపారు. చికిత్సలు అందించేందుకు భవిత కేంద్రంలో అన్ని పరికరాలు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్ లక్ష్మిబాయి పలువురు దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు



కడప కార్పొరేషన్ నవంబర్ 20 ప్రభాతవార్త:

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుంచి 20 తేది వరకు వారం రోజులపాటు ఘనంగా నిర్వహించామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఎఫ్ఏసి) ఎలిశెట్టి పవన్ కుమార్ అన్నారు. గురువారం కడప నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ముగింపు కార్యక్రమంలో పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వయోజన విద్య ఉప సంచాలకులు మల్లు వెంకట సుబ్బారెడ్డి, పిఎస్‌హెచ్ ఎంపి మంజుల వాణి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి అర్యోగ్య రూత్ మేరీ, నాగార్జున మహిళా డిగ్రీ కాలేజీ లెక్చరర్ లు సుప్రయ, అనంత లక్మి, డి.ఆనంద్ రాజు మాట్లాడుతూ పిల్లలలో వినోదంతో పాటుగా విజ్ఞాన శక్తిని పెంచేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ జాతీయ నాయకుల వేషధారణ పోటీలు, పాటలు, వ్యాసరచన, వక్తృత్వ, చదరంగ, క్విజ్, చిత్రలేఖన పోటీలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, గ్రంథాలయ అదికారులు జి.రాజకుమార్, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రానాప్రతాప్, శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో వేదవ్యాస విద్యార్థికి రజతం



ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త

కడప వైవియూ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన బద్వేలు బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కాలేజీలో జరిగిన అంతర్‌కళాశాలల బ్యాడ్మింటన్ సింగిల్స్ పోటీలలో శ్రీ వేదవ్యాస డిగ్రీ కళాశాల తొలి సంవత్సరం విద్యార్థి పి. భరత్ రాజేశ్ రెండో బహుమతి సాధించాడు. విజేతగా నిలిచిన ఆయనకు రజత పతకం, సర్టిఫికేట్, అలాగే రూ. 500 నగదు బహుమతి లభించాయి. ఈ విజయాన్ని కళాశాల కరస్పాండెంట్ యల్. నాగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో అభినందిస్తూ, భరత్ రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంకించారు. విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ కళాశాల ప్రెసిడెంట్ జి. సుదర్శన రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ నాగరాజ, రామలక్ష్మిరెడ్డి, ఎస్.పి. యాసిన్, అలాగే అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## రాజంపేటలో సైన్స్ ఫేర్



రాజంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త

రాజంపేట పట్నం నూనెవారిపల్లి రోడ్ లోని శ్రీ షిరిడి సాయి రెయిన్బో స్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ను జిల్లా ఉప విద్యాధికారి నాగయ్య పరిశీలించారు.అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్లో సైన్స్ ఫేర్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను డిప్యూటీ డీఈవో పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంఈఓ లు రఘునాథరాజు, సుబ్బరాయుడు, కరస్పాండెంట్ రెడ్డయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ స్కిల్స్ అవగాహన సదస్సు




పీలేరు, నవంబర్ 20 ప్రభాతవార్త:

ఎం.జె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడినట్లు కళాశాల చైర్మన్ ఎం. అవినాష్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఆ కార్యక్రమాన్ని ఎం.జె.ఆర్. ఐ.బి.ఎం అసోసియేట్ ప్రొఫెసర్ ఏ. వీణా గ్రేస్ నిర్వహించారు. ఆమె విద్యార్థులకు వ్యక్తిగత నైపుణ్యాల ప్రాధాన్యం, వాటిని ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరణాత్మకంగా వివరించారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సర్దుబాటు చేయగల సామర్థం, వివాదాల నిర్వహణ, సమయపాలన, టీమ్ వర్క్, ఆత్మవిశ్వాసం పెంపొందించే వ్యూహాలపై స్పష్టమైన కొంతమంది ఉదాహరణలతో ప్రాక్టికల్ సూచనలతో చర్చ జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్య సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్ స్కిల్స్ అంటే సంక్లిష్టమైన సామాజిక నైపుణ్యాలే కాకుండా నిరంతర అభ్యాసం ద్వారా మెరుగుపరచుకునే నైపుణ్యాలేనని అర్థం చేసుకోవాలన్నారు. ఇండస్ట్రీ ఇంటర్వ్యూలలో మాత్రమే కాదు టీమ్‌లో పని చేయడంలో, ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలోనూ, వ్యక్తిగత సంబంధాల్లోనూ పెద్ద మార్పులు తలెత్తుతాయన్నారు. ఆయన విద్యార్థులకు సాధ్యమైనంత ఎక్కువ శ్రద్ధ మరియు ఇంకా ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బస్మార్చన

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త



అగస్త్యేశ్వరాలయంలో అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోషకాల సమయంలో పంచామృత, నానా విధ సుగంధ, ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామి వారికి సహస్రనామ భస్మార్చన, భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మరియు సహాయ కమీషనరు జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి,పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములచే జరిగాయి.

## సాంకేతికను మంచికే ఉపయోగించాలి



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న అర్బన్ సీఐ సీతారామిరెడ్డి

పులివెందుల నవంబర్ 20 ప్రభాత వార్త :

ప్రతి ఒక్కరూ మంచికే సాంకేతికను ఉపయోగించాలి అని ,సైబర్ , ఇన్స్టా ,వాట్సప్ మోసాలకు దూరంగా ఉండాలి అని అర్బన్ సీఐ సీతారామి రెడ్డి విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ వారి ఆదేశాలతో డిఎస్పి సూచన మేరకు అర్బన్ సీఐ సీతా రామిరెడ్డి గురువారం పట్టణంలోని మహాత్మా జ్యోతి రావుపూలే గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ బాల బాలికల పాఠశాల విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్‌ను ఉపయోగించేటప్పుడు విద్యార్థులు జాగ్రత్త వహించాలని లేకపోతే సైబర్ క్రైమ్ లకు ఇన్స్టా మోసాలకు గురికావాల్సి వస్తుందని మన వ్యక్తిగత డేటాలను తస్కరించే ప్రమాదం ఉంటుందని మొబైల్ ను కేవలం సాంకేతిక అభివృద్ధిని విద్య అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలి అని ఇన్స్టా వాట్సప్ వివిధ ప్రేరేపిత అవగాహన లేని యాప్ లను ఉపయోగిస్తే తీవ్ర నష్టాలు సంభవిస్తాయనీ కావున ప్రతి ఒక్కరు మొబైల్ మోసాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా అండర్-14 పుట్‌బాల్ పోటీలు



పోటాపోటీగా తలపడుతున్న పుట్‌బాల్ జట్లు

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరుజిల్లా చంద్రమాకులపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం జరిగిన అండర్-14 బాల బాలికల పుట్‌బాల్ పోటీలు పోటాపోటీగాజరిగాయి. జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు డాక్టర్ ఎస్. బాబు, శారదా, ఆర్గనైజింగ్ సెక్రటరీ మురళీధర్‌లు నిర్వహణలో జరిగాయి. క్వార్టర్ ఫైనల్స్ జట్లు విభాగంలో అనంతపురం, నెల్లూరు, వెస్‌గోదావరి, విశాఖపట్టణం, కడప, ఈస్ట్ గోదావరి, కడప, చిత్తూరు, శ్రీకాకుళం జట్లు చేరుకొన్నాయి. బాలుర జట్లు విభాగంలో వెస్ట్, గోదావరి, ఈస్ట్ గోదావరి, చిత్తూరు, నెల్లూరు, కర్నూల్, కడప, వైజాగ్ అనంతపురం జట్లు చేరుకొన్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్ పాల్, అన్నమయ్య జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి నాగరాజ, ఝాన్సీరాణి, వ్యాయమ ఉపాధ్యాయులు నరేష్, దిలీఫ్, మహేంద్రనాయక్, కమలేష్, మహేష్, అన్సర్, బాలాజిలు పాల్గొన్నారు.

## పెరిగిన టమోటా ధరలు కిలో రూ.60

### ఆనందోత్సవాల్లో టమోటా రైతులు

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

టమోటా ధరలు గత వారం రోజులుగా పెరుగుతుండడంతో రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. గురువారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డులో మొదటిరకం 10కేజీల టమోటా బాక్స్ రూ.580నుంచి 610ల వరకు ధరలు పలికాయి. సగటున కిలో టమోటా రూ.60ల వరకు పలికాయి. టమోటా సాగు దిగుబడి తక్కువుగా ఉండడం, బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఉండడ వల్లే ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెఉబుతున్నారు. మార్కెట్‌యార్డుకు సాధారణంగా రోజు 500నుంచి 600మెట్రిక్ టన్నుల వరకు టమోటాలు వచ్చేవి. అలాంటివి కేవలం 135 మెట్రిక్ టన్నులు రావడం వల్ల రోజు రోజుకు ధరలు పెరుగుతున్నాయని వ్యాపారస్తులు తెలిపారు. వర్షాలు వల్ల అరకొరకగా సాగుచేసిన టమోటా రైతులకు ఈ ధరలు ఊరట కలిగిస్తున్నాయి. గతంలో ధరలు లేక నష్టపోయిన రైతాంగానికి ప్రస్తుతం ధరలు ఉండడంతో సాగు చేసిన రైతులు లాభాలు ఆర్జిస్తున్నారు. మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు టమోటా వ్యాపార లావాదేవీలకు రాష్ట్రంలోనే పేరు పొందింది. ఇక్కడ నుంచి టమోటాలు తమిళనాడు, కర్నాటక, ఒడిస్సా, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలతో పాటు వివిధ పట్టణ, నగరాలకు ఎగుమతి అవుతాయి.

## జిల్లాలో ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్

కడప క్రైం, నవంబరు 20, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో గురువారం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించడమే కాకుండా మోటారు వాహనాల చట్టం ప్రకారం నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తూనే హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై ఎంవీ చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు. పోలీసు సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా, పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు గంజాయి మరియు ఇతర అనుమానిత వస్తువుల రవాణా జరగకుండా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.



## కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం.



కుష్టు వ్యాధి లక్షణాలను వివరిస్తున్న వైద్యులు

చిట్వేలి,నవంబర్ 20, ప్రభాతవార్త:

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ అన్సారి ఆధ్వర్యంలో గురువారం కుష్టి వ్యాధి అవగాహన మరియు గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు,పొడలు వలన తలెత్త ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తి నివారణ సాధ్యమని పిల్లలకు సూచించారు. రుతుక్రమంలో పాటించవలసిన పరిశుభ్రత చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను పిల్లలకు వివరించారు. ఐరన్ లోపం తలెత్తకుండా ప్రభుత్వం ఇస్తున్న మందులను విధిగా వేసుకోవాలన్నారు. ఏదేని ఆరోగ్య ఇబ్బందులు ఉన్న విద్యార్థులను ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని వైద్యులు అన్సారి ప్రిన్సిపల్ కి సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తులసి, హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్, ధనలక్ష్మి,పి హెచ్ ఎన్ విజయకుమారి, హెల్త్ సూపెర్వైజర్ ఇస్మాయిల్ బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విసబుల్ క్లీనింగ్ కార్యక్రమం

దువ్వూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విసబుల్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న చెత్తా, చెదారాన్ని, పిచ్చి మొక్కలను తీసేందుకు పని చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారితో సహా మండల ప్రత్యేక అధికారి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మహబూబ్ షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని గుడిపాడు ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు.

## రుణాలు పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు నవంబర్ 20 ప్రభాతవార్త:

2025- 26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. ఆంజినేయులు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పీలేరు నియోజకవర్గం పరిధిలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు. ఏపీఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 244 బ్యాంకుల ద్వారా రూ.16,619 కోట్లు రుణాలు పంపిణీ లక్ష్యం కాగా ఈ ఏడాది సెప్టెంబరు నాటికి రూ.11.485 కోట్లు రుణాలను లబ్ధిదారులకు అందించి 65 శాతం లక్ష్యాలను సాధించామని అన్నారు. ప్రాధాన్యత రంగానికి రూ.14.913 కోట్లకు గాను రూ.9,017 కోట్లు ఇచ్చి 60 శాతం పూర్తి చేసినట్లు చెప్పారు. మిగిలిన రుణాలు మార్చి ఆఖరికల్లా పూర్తి చేస్తామని తెలియజేశారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి రాయితీతో రూ.2.37 కోట్లతో 30 డ్రోన్లు మంజూరు చేసినట్లు తెలియజేశారు. వార్షిక క్రెడిట్ ప్లాన్, వ్యవసాయ, స్వయం సహాయక సంఘాల రుణాలు, సైబర్ మోసాలు, కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కు కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులు. బ్యాంక్ లింకేజీ రుణాలుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఏవో రమాదేవి. ఏపీఎంలు జవహర్ బాష, రమేష్. అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన యువసేనచే పేదలకు చీరలు పంపిణీ



అన్నదాన కార్యక్రమం చేస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 20 ప్రభాతవార్త :

బహుజన యువసేన ఆధ్వర్యంలో కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేద మహిళలకు చీరలు, హెల్మెట్‌లు పంపిణీ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండు అంబేద్కర్ సర్కిల్ వద్ద బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకు హెల్మెట్, మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే పునిత్ భవిష్యత్తులో అన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు సేవించేవారిపై డ్రోన్‌తో నిఘా



కడప క్రైం, నవంబరు 20, ప్రభాతవార్త:

గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీసు అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ చిన్న పెద్దయ్య పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో జల్లెడ పడుతున్నారు. గురువారం అనుమానాస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాలగడ్డ, పాత బస్టాండ్, నాగరాజుపేట, రాజా థియేటర్ పరిసరాల్లో పాత భవనాలు, ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డీఎస్పీ తెలిపారు.

## కారు , ఆల్విన్ ఢీ :ఇద్దరికీ గాయాలు

బద్వేలు, నవంబర్ 20, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె సమీపంలోని బైపాస్ రోడ్డులో ఆల్విన్, కారు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. కారు, మినీ లారీ ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాద సమయంలో కారు ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. టమాటా లోడుతో వెళ్తున్న ఆల్విన్ అనంతపురం వెళుతున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందనీ స్థానికులు తెలుపుతున్నారు.